
కల్వకుర్తిలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి


వెల్దండలో రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి


అచ్చంపేటలో..


పెంట్లవెల్లి మండలం జటప్రోల్‌లో..

ఘనంగా రంజాన్

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా సోమవారం రంజాన్ వేడుకలు ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈద్గాలను, మసీదులను ముస్తాబు చేశారు. ముస్లింలు కొత్త దుస్తులు ధరించి ఈద్గాల వద్దకు ర్యాలీగా వెళ్లి సామూహిక ప్రార్థనలు చేశారు. గ్రామాల్లో పండుగ సందడి నెలకొంది. పేదలకు దాన, ధర్మాలు చేశారు. మత పెద్దలు ధార్మిక సందేశం ఇచ్చారు. రంజాన్ విశిష్టతను వివరించారు. ప్రతిఒక్కరు శాంతిమార్గంలో నడవాలన్నారు. కొల్లాపూర్‌లో ఈద్గా వద్ద రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి పట్టణంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మసత్యం, పలువురు నాయకులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా వెల్దండ, కల్వకుర్తిలో మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి ముస్లింల ఇంటికి వెళ్లి ఈద్ ముబారక్ తెలిపారు. అచ్చంపేట, తాడూరు, తిమ్మాజిపేట, వెల్దండ, కోడేరు, తెలకపల్లి, ఉప్పునుంతల, లింగాల, చారకొండలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ జాం కాకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు.


నాగర్‌కర్నూల్‌లో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి


లింగాల మండలం అంబట్‌పల్లిలో..


ఉప్పునుంతలలో..


దోమల పెంటలో హాజరైన ముస్లింలు


చారకొండ మండలం జూపల్లిలో..


తాడూరు మండలం పాపగల్‌లో ఈద్గా వద్దకు ర్యాలీగా వెళ్తున్న ముస్లింలు


తిమ్మాజిపేటలో..


కోడేరులో..


తెలకపల్లిలో..


వెల్దండలో శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

అంగన్‌వాడీలలో అక్రమాలకు చెక్

- ప్రత్యేక యాప్ రూపకల్పన
- అర్హుల ముఖచిత్రాల నమోదు
- సరుకులు పక్కదారి పట్టకుండా చర్యలు



అల్లాపూర్‌లో అంగన్‌వాడీ కేంద్రం


యాదిరెడ్డిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల వివరాలను తెలుసుకుంటున్న సూపర్‌వైజర్

తాడూరు: అంగన్‌వాడీ కేంద్రాలలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారం పక్కదారి పట్టకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంది. ఆయా కేంద్రాలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న సరుకులు లబ్ధిదారుల జాబితాను మరింత పారదర్శకంగా అమలు చేసేందుకు ప్రత్యేక యాప్‌ను రూపొందించారు. అర్హుల ముఖచిత్రాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ పోర్టల్‌లో లబ్ధిదారుల వివరాలు నమోదు చేస్తున్నారు.

పౌష్టికాహార వివరాలు..

మండలంలో 24 గ్రామ పంచాయతీలకు గాను 40 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. దాదాపు 570 మందికి పైగా చిన్నారులు, 180 వరకు గర్భిణులు, బాలింతలు పేర్లు నమోదు చేసుకున్నారు. ఆయా కేంద్రాలకు వచ్చే చిన్నారులకు, తల్లులకు పౌష్టికాహారం అందజేస్తున్న విషయం తెలిసిందే. మూడేళ్ల నుంచి ఆరేళ్లలోపు చిన్నారులకు ప్రాథమిక విద్యతో పాటు నెలకు 2.50 కిలోల బాలమృతం సహా రోజుకు ఒక గుడ్డును అందిస్తున్నారు. గర్భిణులు, బాలింతలకు 150 గ్రాముల బియ్యం, 30 గ్రాముల పప్పుతో భోజనం వడ్డిస్తున్నారు. ఆరేళ్లలోపు పిల్లలకు 50 గ్రాముల బియ్యం, 15 గ్రాముల పప్పుతో భోజనం అందిస్తున్నారు.

మండలంలో..

మండలంలో 40 అంగన్‌వాడీ కేంద్రాలకు గాను 36 కేంద్రాలలో వర్కర్లు ఉన్నారు. పాపాగల్ 2వ సెంటర్, ఐతోల్ మొదటి సెంటర్ గోవిందాయి పల్లి, గుట్టలపల్లి కేంద్రాలలో వర్కర్ పొస్టులు ఖాళీగా ఉండటంతో ఇన్‌చార్జ్‌లతో కేంద్రాలను నిర్వహిస్తున్నారు. తాడూరు, అల్లాపూర్, గోవిందాయిపల్లి, పాపాగల్, పొల్మూర్, ఆకునెల్లికుదురు, యాదిరెడ్డి పల్లి, ఇంద్రకల్, సిర్సవాడ గ్రామాలలో ఆయాల పొస్టులు ఖాళీగా ఉన్నాయి. తాడూరు, తుమ్మలసుగురులో అద్దె భవనాలలో కేంద్రాలు కొనసాగుతున్నాయి. ఖాళీగా ఉన్న పొస్టుల భర్తీకి నోటిఫికేషన్లు త్వరలో వేయనున్నట్లు అధికారులు తెలిపారు.

తొలి దశలో టీహెచ్‌ఆర్ లబ్ధిదారులకు..

అంగన్‌వాడీ కేంద్రాలకు రానివారికి టీహెచ్‌ఆర్(టేక్ హోం రేషన్)ను అందిస్తున్నారు. మెజార్టీ అంగన్‌వాడీలలో సరుకులు పక్కదారి పడుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. వీటికి చెక్‌పెట్టి పారదర్శకతకు పెద్దపీట వేయడంలో భాగంగా ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. తొలి దశలో టీహెచ్‌ఆర్ లబ్ధిదారుల ముఖచిత్రాలు నమోదు చేయాలని నిర్ణయించి అమలు చేస్తున్నారు. చిన్నారుల తల్లుల ముఖచిత్రం సహా ఆధార్ నంబర్, ఫోన్ నంబర్ యాప్‌లో నమోదు చేస్తున్నారు. సరుకులు తీసుకున్న వెంటనే ఫోన్‌కు మెసేజ్ వస్తుంది.

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు..

ప్రభుత్వం గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తోంది. అదేవిధంగా కోడి గుడ్లు, బాలామృతంను సరఫరా చేస్తోంది. అర్హులైన లబ్ధిదారులకు నేరుగా వీటిని అందించాలని ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారి ముఖచిత్రాలను తీసి రికార్డు చేస్తున్నాం.

–వనజ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్

దుండగులను కఠినంగా శిక్షించాలి

కల్వకుర్తి రూరల్: ఊర్కొండపేటలో మహిళపై గ్యాంగ్ రేప్ చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భూత్పూర్ మండలం ఓ గ్రామానికి చెందిన మహిళ దైవదర్శనం కోసం ఊర్కొండపేటకు రాగా 8 మంది దుండగులు లైంగికదాడికి పాల్పడటం దారుణమన్నారు. అందులో 6 మంది పోలీసుల అదుపులో ఉన్నారని మిగతా ఇద్దరిని కూడా పట్టుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో పరశురాములు, బాల్‌రెడ్డి, జగన్, విజయ్, సోనీ ఉన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆంజనేయులు

మహిళపై అఘాయిత్యం దారుణం

నాగర్‌కర్నూల్ రూరల్: మహిళపై అఘాయిత్యానికి పాల్పడినవారిని కఠినంగా శిక్షించాలని జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్‌గౌడ్, కరాటే మాస్టర్ స్వాతిరవిలు సోమవారం వేర్వేరుగా ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

బాధితులకు పరామర్శ

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో అగ్నిప్రమాదం చోటుచేసుకోవడంతో సోమవారం రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, ఆర్యవైశ్య నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధితులను ఆదుకోవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, కార్యదర్శి రమేష్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జూలూరు రమేష్ బాబు, కోశాధికారి జగదీశ్వర్, అదనపు కార్యదర్శి శ్రీధర్, ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, మండల శాఖ అధ్యక్షుడు గంధం ప్రసాద్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు బీచని బాలకృష్ణ, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

వీపనగండ్ల: మండల కేంద్రంలోని ఇద్దరు అనారోగ్యానికి గురికాగా.. ఆస్పత్రి ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన ఆర్థికసాయానికి సంబంధించిన చెక్కులను సోమవారం గ్రామంలోని మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. దేశమోని సత్యనారాయణకు రూ.33,500, ఉదిత రాములమ్మకు రూ.19వేల చెక్కులను వారు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్, మాజీ సర్పంచ్ పందెం విజయభాస్కర్‌రెడ్డి, పార్టీ నాయకులు శివారెడ్డి, రాములు, మీసాల మోహన్, జంగ శ్రీను, వెంకటస్వామిగౌడ్, రామన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


చెక్కును అందజేస్తున్న నాయకులు

మహనీయుల జాతర పోస్టర్ విడుదల


కల్వకుర్తిలో పోస్టర్ విడుదల చేస్తున్న నాగన్న

కల్వకుర్తి రూరల్: నాగర్‌కర్నూల్‌లో ఈ నెల 26న నిర్వహించే మహనీయుల జాతరకు సంబంధించిన పోస్టర్‌ను పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో సోమవారం బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగన్న ఆవిష్కరించారు. బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేద్దామని ఆయన పేర్కొన్నారు. జాతరకు పార్టీ జాతీయ కోఆర్డినేటర్ రాంజీ గౌతమ్ హాజరవుతారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ధనుంజయ్, పృథ్వీరాజ్, రామచందర్, శ్రీ హర్ష, ఆంజనేయులు, రమేష్, బాలు, నరసింహ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట రూరల్: పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో సోమవారం బీఎస్పీ నాయకులు మహనీయుల జాతర వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న, జిల్లా ఇన్‌చార్జ్‌లు బీసమొల్ల యోసేపు, బండి పృథ్వీరాజు, నాయకులు హర్ష, కృపానందం, మల్లన్న, కళ్యాణ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల విడుదల

వంగూరు: మండలంలోని కొండారెడ్డిపల్లిలో శ్రీరామనవమి సందర్భంగా ఈ నెల 6న సీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. ఉత్సవాలకు సంబంధించి సోమవారం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్, ముఖ్యమంత్రి సోదరుడు ఎనుముల కృష్ణారెడ్డి వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. 6న ఉదయం ఉత్సవ మూర్తులకు అభిషేకం, 9 గంటలకు దేవస్థానంలో హోమం, 12 గంటలకు సీతాముల కల్యాణ మహోత్సవం నిర్వహిస్తునట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

భీమ్‌దీక్షకు సంబంధించిన..

వెల్దండ: మండల కేంద్రంలోని అంబేడ్కర్ భవనంలో సోమవారం భీమ్‌దీక్ష ముగింపు సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను స్వేరోస్ నాయకులు జంగిలి నిరంజన్, దుబ్బ నాగేష్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 15న నేలకొండపల్లిలో భీమ్‌దీక్ష ప్రారంభమైందని ఏప్రిల్13న రంగారెడ్డి జిల్లా తలకొండపల్లిలో ముగుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రామస్వామి, రాజు, వెంకటయ్య, ప్రభాకర్, నాగయ్య, శ్రీను, భాస్కర్, కిరణ్ ఉన్నారు.


వెల్దండలో..

క్లుప్తంగా

ముగిసిన క్రీడా పోటీలు



పెంట్లవెల్లి: మండలంలోని మంచాలకట్ట, మల్లేశ్వరం గ్రామాల్లో ఉగాది సందర్భంగా హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్, వాలీబాల్, కబడ్డీ పోటీలు సోమవారం ముగిశారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రదానం చేశారు. యువకులు మద్యానికి దూరంగా ఉండాలని క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని అసోసియేషన్ సభ్యులు కోరారు.

పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



చారకొండ: మండలంలోని గోకారంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు సోమవారం గౌడ సంఘం నాయకులు, యువకులు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ప్రతి ఒక్కరు విగ్రహ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని గ్రామస్తులు కోరారు. కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ గౌడ్, అల్లాజి గౌడ్, యాదగిరి, మహేష్ గౌడ్, విగ్రమ్ గౌడ్, దశరథం, బాలస్వామి , యువకులు తదితరులు ఉన్నారు.

మాజీ రాష్ట్రపతిని కలిసిన శివ



కల్వకుర్తి రూరల్: పట్టణానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్ సోమవారం ఢిల్లీలో మాజీ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి యువజన ఉత్సవానికి ఎంపికైన శివను మాజీ రాష్ట్రపతి అభినందించారు.

డాక్టర్ సాహితికి సన్మానం

కల్వకుర్తి రూరల్: పట్టణానికి చెందిన డాక్టర్ సాహితి గ్రూప్ -1 ఫలితాలలో అత్యుత్తమ ర్యాంకు సాధించింది. సోమవారం ముదిరాజ్ సేవకుల సంఘం ఆధ్వర్యంలో సాహితితో పాటు తల్లిదండ్రులు వెంకటరమణ రాజ్యలతలను సన్మానించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సేవకుల సంఘం గౌరవ అధ్యక్షుడు కరెంటు రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, రామకృష్ణ, ఉదయ భాస్కర్, రాజేంద్ర కుమార్, శ్రీను, రమేష్, శివప్రసాద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి మంత్రి పరామర్శ

పెంట్లవెల్లి: మండలంలోని గోపులాపురంలో వారం రోజుల కిందట కాంగ్రెస్ కార్యకర్త చంద్రశేఖర్‌రెడ్డి తండ్రి గోపాల్‌రెడ్డి అనారోగ్యంతో మృతిచెందాడు. సోమవారం నిర్వహించిన దశదిన కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో ఆయన వెంట భీంరెడ్డి, గుర్క ఆంజనేయులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి



అచ్చంపేట రూరల్: మాదిగలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సోట కాశీం ఆకాంక్షించారు. సోమవారం మండలంలోని బొమ్మన్‌పల్లిలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్ల నుంచి సుదీర్ఘంగా పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించిన ఘనత మందకృష్ణ మాదిగకే దక్కిందన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని కోరారు. అంతకుముందు గ్రామంలో డప్పులతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల నిరసన

వెల్దండ: కేంద్ర ప్రభుత్వం వక్ఫ్‌బోర్డు ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు కుట్ర చేస్తుందని ఆరోపిస్తూ సోమవారం ముస్లింలు మండలంలోని కొట్రలో నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రహీం, రావుఫ్, బాసీద్, ఖాజా, దస్తగిరి, జమీర్, తదితరులు ఉన్నారు.